RNI Regd No. 06225/99

## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు - 3 భాగాలు | 750.00 |
| 2. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 320.00 |
| 3. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 4. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 5. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 6. | ఆహార విజ్ఞానము | 110.00 |
| 7. | రహస్య జ్యోతిర్విద్య | 60.00 |
| 8. | గహనా కర్మణో గతిః | 50.00 |
| 9. | ప్రాక్టికల్ థియాసఫీ | 50.00 |
| 10 | పథ్యములు - అపథ్యములు | 50.00 |
| 11. | టైమ్ మేనేజ్‌మెంట్ | 25.00 |
| 12. | విశిష్ట యోగసాధనలు - 1 | 25.00 |
| 13. | త్రిముఖీ గాయత్రీమాత ధ్యానవిధానము | 25.00 |
| 14. | శ్రీసూక్తము | 20.00 |

**ప్రతులకు :**

| | | |
|---|---|---|
| ✧ గురు సీతారామ్ | భీమవరం | 90106 47325 |
| ✧ శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె | 90309 80315 |
| ✧ శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం | 98858 74477 |
| ✧ శ్రీమతి ఎమ్.వి. సుబ్బులు | హైదరాబాద్ | 94909 94835 |

భూమి స్వర్గముగా మారటానికి
మానవజాతి సాధించవలసిన
5 లక్ష్యాలు

ఒకే శక్తి - సూర్యకిరణాల శక్తి
ఒకే ధర్మము - దేహములే దేవాలయాలు
ఒకే విశ్వము - ఎల్లలు లేని యుద్ధాలు లేని ప్రపంచము
ఒకే భాష - ప్రేమ, మౌనము
ఒకే కరెన్సీ - ఒకే వినిమయ సాధనము

# స్వర్ణయుగము

నూతన యుగపు మాసపత్రిక



రూ. 20.00 ఆగస్టు 2014 (104)



## విషయ సూచిక


- స్మృత్యంజలి 4
- ప్రతి ఇల్లు ఒక ఆశ్రమంగా మారాలి 8
- సమాజానికి అనుగుణ్యంగా కాదు, ప్రకృతికి అనుగుణ్యంగా జీవించాలి 11
- నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే! 15
- 2019 నాటికి ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్, బ్యాంకింగ్ వ్యవస్థ ఉండకపోవచ్చు! 27



సంపుటి - 9 సంచిక - 8

స్వర్ణయుగము మాసపత్రిక

సంవత్సర చందా : రూ. 240.00

కంట్రిబ్యూషన్ 1000.00

ఫోన్ నెం. : 90106 47325
78421 33860

చందా పంపించవలసిన చిరునామా :

పి. సీతారాముడు
కోమటిగుంట, సీసలి (పోస్టు),
కాళ్ళ మండలం, ప.గో. జిల్లా - 534 237.

ఆంధ్రా బ్యాంక్ ఆన్‌లైన్ ఎకౌంట్ నెం.
00461 00110 20050
IFSC Code : ANDB 0000046

Printed and Published by P. Sita Ramudu and Printed at Akhanda Gurusatta Printers, Komatigunta and Published at Komatigunta, Kalla Mandal, W.G. Dt., A.P.

Editor : P. Sita Ramudu






ఈ దిగువ పరిజనుల సౌజన్యముతో ఈ సంచిక వెలువడినది

| | |
|---|---|
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీమతి ఎమ్. సరళాకుమారి | విశాఖపట్నం |
| శ్రీమతి ఏ. శ్రీలక్ష్మి | హైదరాబాద్ |
| శ్రీమతి కె. భానుమతి | హైదరాబాద్ |
| శ్రీ జి.వి. సత్యనారాయణ | ముంబాయి |

పై పరిజనులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్



# స్మృత్యంజలి



మాస్టరుగారు భౌతిక శరీరం విడిచిన సందర్భంగా పరిజనుల యొక్క భావానుభూతులను శ్రీమతి విజయా విశ్వనాథ్‌గారు ఆగస్టు 2014 "మేధా" మాసపత్రికలో వెలువరించారు.

విజయగారు చేసిన ఈ ప్రయత్నము మాస్టరుగారి మీద వారికి ఉన్న అద్వితీయ అభిమానాన్ని తెలియజేస్తోంది. అందుకు మాస్టరుగారి పరిజనులు (ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులు) అందరి తరపున విజయగారికి స్వర్ణయుగము మాసపత్రిక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోంది.

ఆ భావానుభూతులలో ప్రేరణదాయకంగా ఉన్నవాటిని పరిజనుల నిరంతర స్మృతి కోసం ఈ దిగువన ఇవ్వడం జరుగుచున్నది.

---

❋✧❋

## ఆ అనుబంధాన్ని ఏమని చెప్పను!

మాస్టారితో నా అనుబంధాన్ని ఏమని చెప్పను?

❋ ఎవల్యూషన్ అన్న మాటకు అర్థం నేర్పిన గురువు అని చెప్పనా?

-- నిస్వార్థ ప్రేమని నేర్పిన తల్లి అని చెప్పనా?

-- ఏ పని చేసినా పర్ఫెక్ట్‌గా చెయ్యాలి అని నేర్పిన తండ్రి అని చెప్పనా?



-- దేనికైనా నేను ఉన్నాను అని భరోసా ఇచ్చిన స్నేహితుడు అని చెప్పనా?

-- ఏ జబ్బుకైనా (ఫిజికల్, ఆస్ట్రల్, మెంటల్) మందు ఇవ్వగల వైద్యుడు అని చెప్పనా?

-- చిన్న పిల్లలతో తానూ పిల్లవాడై మురిపించగల వామనుడు అని చెప్పనా?

-- నా జీవితమే తానై, అణువు అణువులో నిండిన ఈశ్వరుడు అని చెప్పనా?

-- 18 ఏళ్ల క్రిందటే, నువ్వు నా ఎస్ఎస్ (సోషల్ సెక్రటరీ) అని పిలిచిన నా బాస్ అని చెప్పనా?

-- నిరంతరం ఎక్స్‌పరిమెంట్స్ చేసిన సైంటిస్ట్ అని చెప్పనా?

-- చిన్న పిల్లవాడు తండ్రి పక్కనే ఉంటే (హిజ్ ఫిజికల్ ప్రెజెన్స్) ఈత నేర్చుకోడని, మనందరినీ నడి సముద్రంలో ఎవరికి వారే ఎదగాలని (టూ నో - హూ యామ్ ఐ) వదిలేసి వెళ్ళిన అపర చాణుక్యుడు అని చెప్పనా?

-- "సందేశ్ నహీ మై స్వర్గ లోక్ కా లాఈ, ఇస్ భూతల్ కోహీ స్వర్గ్ బనానే ఆఈ" అన్న తన గురువు వాక్కులను నిజము చేయటానికి పాటుబడ్డ సైనికుడు అని చెప్పనా?

-- ఎంత చెప్పినా, ఎన్ని చెప్పినా తరగని స్మృతులను ఇచ్చిన కరుణామూర్తి అని చెప్పనా?

-- శివ చందన, బెంగుళూరు

❋✧❋

## డూ టిల్ డెత్

ప్రతి గురువు తన శిష్యుల్లో ఎవరో ఒకరిని తనంతటి వారిగా తీర్చి దిద్దుతూ ఉంటారు. కానీ మాస్టారు తన సాంగత్యములోకి వచ్చిన ప్రతి వ్యక్తి

తనంతటి వాడు కావాలని ఆకాంక్షించారు.

ఆ దిశగా చేయి పట్టుకొని అడుగులు వేయించారు.
ఎదిగేలాగ చేయించటానికి ఆరాటపడ్డారు.
ఎదగలేకపోతున్నారు అని ఆవేదన చెందారు.

✣ అందరూ "డూ ఆర్ డై" అంటే,
తాను మాత్రము తన ఆఖరి ఊపిరి వరకు పని చేస్తూ,
"డూ టిల్ డెత్" అని ఆచరించి చూపిన కర్మ యోగి.

శ్రీమతి రమణ కుమారి, గుంటూరు

❃✧❃

**ఓ పూజ్య గురుదేవా!**

**అడుగు అడుగునా మాకు కానరావా!**

నా జీవితమనే నౌక చుక్కానిని మీ చేతులలో తీసుకున్న పూజ్యగురుదేవా!

✧ అ,ఉ,మ తెలియని మా చేత వ్యాసాలు వ్రాయించి వక్తలను చేసి,
మా ఆధ్యాత్మిక భవితను సువర్ణ అక్షరాలతో రచించావు.

-- ఇసుక, కంకర తెలియని ఎందరి చేతో ఆశ్రమాలు, భవంతులు కట్టించి, కొట్టించి,
మా సంచిత పాపకర్మలను కొట్టి నూతన భవిష్య భవంతిని కట్టావు.

-- తీపి, చేదు తెలియని మా చేత పాకము చేయించి,
మా పురోగతిని రస మాధుర్యములతో నింపావు.

-- అడుగు తీసి అడుగు వేయలేని ఎందరి చేతనో ఏడు కొండలు, తుంబర కొన ఎక్కించి, మా ఇసుక రేణువు అంత పుణ్యాన్ని కొండ అంత చేసావు.



-- పగలు కూడా సక్రియంగా ఉండలేని మాతో రేయింబగళ్ళు పని చేయించి,
ఘోరాంధకారములాంటి మా జీవితములో వెలుగులు నింపావు.

-- కోపంతో కన్ను ఎర్ర చేసి, ఒకొక్కసారి మీ దరికి రానివ్వకుండా చేసి,
మా కుసంస్కారాలను తరిమి కొట్టి,
సుసంస్కారాలను నింపి దరి చేర్చుకున్నావు.

-- ఆరోహణ, అవరోహణ తెలియని మాచేత భజనలు, పాటలు పాడించి,
మా భవితను మధురమైన రాగాలతో నింపావు.

-- అమాయకముగా మాతో సినిమాలు, సీరియల్స్ చూసి,
మా జీవితాలకే దర్శకుడవు అయ్యావు

-- మాతో పసివాడిలా కారులో షికారుకి వచ్చి,
మా జీవిత చక్రాన్నే తిప్పావు

-- అసమానమైన నీవు
మాతో అతి సామాన్యముగా ఉన్నావు

-- విలువలేని జీరో నుండి అనంతమైన శూన్యానికి మాకు బాట వేశావు

కానరాని లోకాల అధిపతి
మా ప్రతి అడుగులోనూ కానరావా!

రమ్య, హైదరాబాద్





# ప్రతి ఇల్లు ఒక ఆశ్రమంగా మారాలి!

మిగతా ఆశ్రమాలకి, సంస్థలకి, మాస్టరుగారు (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారు) స్థాపించిన ఆశ్రమాలకి, సంస్థలకి ఉన్న తేడా గురించి 12.5.97 న కాకివాయి లోని శ్రీ హంస రామ ఆశ్రమములో మాస్టరుగారు చాలా స్పష్టంగా తెలియజేశారు.

ఆ విషయాన్ని ఈ దిగువన ఒకసారి పరిశీలిద్దాం.

**(ప్రారంభం ........)**

కేంప్ నుంచి ఇంటికి వెళుతున్నప్పుడు కొన్ని విషయాలను మనం మళ్ళీ పునరావలోకనం చేసుకుని,

అసలు మనం చేస్తున్నది ఏమిటి అనేది అర్థం చేసుకుందాం.

శ్రీ మనది ఒక ఆధ్యాత్మిక సంస్థ కాదు.

మొదట మీరు అది చాలా బాగా మనసులో పెట్టేసుకొండి.

మీకు వచ్చేటటువంటి అనేక అనుమానాలు కాని, అనేక సందేహాలు కాని ఎందుకు వస్తాయి అంటే,

మీరు మిగతా ఆశ్రమాలతో దీనిని పోల్చుకుంటున్నారు.

శ్రీ మిగతా ఆశ్రమాలకి, దీనికి ఏ విధమైనటువంటి పోలికా లేదు.

-- ఇది ఒక ప్రకృతిలో జరిగేటటువంటి విషయాలను మీకు తెలియ జేయటానికి ఏర్పరచబడినటువంటి,



-- అందరికి సానుకూలంగా ఉండటానికి,
కలుసుకోవటానికి వీలుగా ఉండేటటువంటి స్థలం మాత్రమే.

చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

✣ ఇది ఒక దేవాలయము కాదు,
ఇది ఒక ఆధ్యాత్మిక సంస్థ కూడ కాదు.

ప్రకృతిలోని శక్తులను ఒక లేబరేటరీలో రీసెర్చి చేసి, అనుసంధానం చేసిన తరవాత వాటిని ఎక్కడ ఉపయోగిస్తాం మనం?

బాహ్య జగత్తులో ఉపయోగిస్తాం.
అవి మానవజాతికి ఉపయోగపడతాయి.

ఒక ఏ.సి. ఎవరైనా తయారు చేసినా,
ఒక టేప్ రికార్డర్ ఎవరైనా తయారుచేసినా,
ఒక ట్యూబ్ లైట్ ఎవరైనా తయారుచేసినా,
అవి అనేక మందికి ఉపయోగపడుతున్నాయి.

ఒక ట్యూబ్‌లైటు ఎంత మందికి వెలుగిస్తోంది?
ఒక ఫ్యాను ఎంత మందికి గాలి ఇస్తోంది?

శ్రీ మన జీవితాలు అలా మారాలి.
అదే మన ఉద్దేశ్యం.

***(......... ముగింపు)***

ఆధునిక శాస్త్రవేత్తలు తయారు చేసిన రకరకాల యంత్రాలు మనకు అనేక రకాలైన ప్రయోజనాలు కలిగిస్తున్నట్లే, "మానవ శరీరం" అనే యంత్రంతో కూడిన మన జీవితాలు కూడా ప్రయోజనకరంగా మారాలి.

మన జీవితాలు ఆ విధంగా ప్రయోజనకరంగా,

ప్రేరణదాయకంగా మారటానికి కావలసిన ప్రయోగశాలలుగా, శిక్షణా సంస్థలుగా ఆశ్రమాలు రూపొందాలి అని మాస్టరుగారు పేర్కొనేవారు.

ఆశ్రమాలు సమాజానికి, నిత్య జీవితానికి దూరంగా ఉండకుండా,

సమాజంతో, నిత్య జీవితంతో అవి మమేకం అయివుండాలి అనేవారు.

ీ వాస్తవానికి "ప్రతి ఇల్లూ ఒక ఆశ్రమంగా మారాలి" అని మాస్టరుగారు పేర్కొనేవారు.

ఆశ్రమము అనే పదానికి ఒక విచిత్రమైన అర్థాన్ని ఆయన చెప్పేవారు.

ఆ - శ్రమము అంటే, శ్రమ లేని స్థలము.

శ్రమ తెలియని స్థలము.

శ్రమ తెలియకూడని చోటకి మీరు వచ్చి,

మీరు చాలా శ్రమ ఫీలవుతున్నారు అని మాస్టరుగారు గుర్తు చేసేవారు.

మనకి ఇష్టంగా ఉండే పనులు చేసేటప్పుడు ఆ పనిలోని శ్రమ మనకు తెలియదు. ఇష్టం లేని పని చాలా కష్టంగా ఉంటుందికదా!

అందుచేత మన ఇల్లు ఆశ్రమంగా మారాలి అంటే,

మన జీవితం ఆశ్రమంగా మారాలి అంటే,

నిత్యజీవితంలోని పనులను, బాధ్యతలను మనం ఇష్టపడి చేయాలి.

***అలాగ ఇష్టపడి చేయాలి అంటే,***

ముందు మనం జీవించటం నేర్చుకోవాలి అని మాస్టరు చెప్పేవారు.

అది నేర్చుకోగలిగితే, మన ఇల్లు తప్పకుండా ఆశ్రమం అవుతుంది.



# సమాజానికి అనుగుణ్యంగా కాదు, ప్రకృతికి అనుగుణ్యంగా జీవించాలి

***మన జీవితాలలో ఆ ఆశ్రమ వాతావరణం ఎందుకు లేదు అంటే,***

ప్రక్కవాళ్ళకి, సమాజానికి అనుగుణ్యంగా మన జీవితాలు ఉంటున్నాయి తప్ప, ప్రకృతికి అనుగుణ్యంగా మన జీవితాలు ఉండటం లేదు.

ఆ విషయాన్ని మాస్టరుగారి మాటల్లోనే ఈ దిగువన పరిశీలిద్దాం.

(ప్రారంభం ........)

✣ మన జీవితాలు మారాలి.

అదే మన ఉద్దేశ్యం.

-- మన జీవితాలు మారాలి అంటే,

మనం ముందు జీవించటం నేర్చుకోవాలి.

మనం జీవించటం లేదు,

జీవించబడుతున్నాం.

ప్రక్కవాళ్ళు మన గురించి ఏమనుకుంటారో,

నాన్న ఏమంటాడో, పెళ్లాం ఏమంటుందో,

చెల్లెలు ఏమంటుందో, సమాజం ఏమంటుందో

అనే విపరీతమైనటువంటి భయాలు మనకి.

***ఎందుకు భయం?***

అలా పెంచబడ్డాం మనం.

ముందు అది అర్థం చేసుకోండి. ఫస్ట్ స్టెప్ అది.

నా 8 వ యేట మొట్టమొదటి సారిగ నేను అప్పుడే స్కూల్లో అడుగు పెట్టాను. ప్రొద్దున 10 గంటలకి సెంట్రల్ హిందూ స్కూలు, నడిచి వెళ్ళాలి. ప్రొద్దున 4 గంటలకే లేచిపోయి నడిచి వెళ్ళాన్నేను. 6 గంటలకి స్కూలు ఆవరణ లో ఉన్నాను. స్కూలు ఎన్ని గంటలకి అంటే, 10 గంటలకి.

ఇప్పటికీ మా స్నేహితులకి నాతో ప్రయాణం అంటే ఇబ్బందే పాపం.

ఒక గంట ముందు రైల్వేస్టేషన్‌లో ఉండాలి అంటాన్నేను.

భయం! ఎందుకా భయం అనేది మనం అర్థం చేసుకోవాలి.

అర్థం చేసుకుంటే ఆ భయం ఉండదేమో!

భగవద్గీత 16 వ అధ్యాయం, దైవీ సంపద్విభాగయోగములో శ్రీకృష్ణుడు మొట్టమొదట చెప్పినటువంటి లక్షణమే అది. అభయం.

మొదట అది నేర్చుకోండి మీరు.

ఆ పండితుడు ఏమంటాడో, ఈ శాస్త్రజ్ఞుడు ఏమంటాడో, మనం ఇలా చేస్తున్నాం, ఇలా ఉచ్చారణ చేస్తున్నాం, ఈ ఉచ్చారణ రైటో కాదో?

మీకు అనవసరం అదంతాను.

- మీరు చేస్తున్నది రైటే అనేటటువంటి ధైర్యం కావాలి ముందు మీకు. ఆ సాహసం కావాలి.

***ఎప్పుడు వస్తుంది ఆ సాహసం?***

*ప్రకృతికి అనుగుణ్యంగా మీరు జీవించటం నేర్చుకుంటే.*

అదీ మొట్టమొదట మీరు అర్థం చేసుకోవాలి.



ప్రకృతికి అనుగుణ్యంగా జీవించటం అంటే ఏమిటో అర్థం చేసుకోండి.

విజయవాడ నుండి గుంటూరు రావటానికి చాలా మంది ఏముంది, బస్సెక్కి రావటమే కదా అంటారు. బస్సెక్కి వచ్చేస్తున్నారు మీరు.

మీ ఉద్దేశ్యం ఏమిటి, మీరు రావాలి అనుకున్నారు కనుక వస్తున్నారు. అది తప్పు.

- ప్రకృతి మిమ్మల్ని రానిచ్చింది అని మీరు గుర్తించటం లేదు.

ఆ బస్సు టైర్ పంచరయితే చాలు మీరేం చేయలేరు. ఆ బండి అక్కడ ఆగిపోతుంది. ఒక ఘెరావ్ వస్తే ఆగిపోతుంది. చాలా అడ్డంకులు ఉంటాయి. మీరు ఎక్కాల్సినటువంటి బస్సు, టైమ్‌కి సకాలంలో చేర్చవలసినటువంటి ఆటో డ్రైవరు, ఆ టైమ్‌కి మిమ్మల్ని అక్కడికి చేర్చకపోతే మీ ప్రయాణం ఆగిపోతుంది.

- విశాలమైనటువంటి ప్రకృతి అనేక రకాలుగ మీకు ప్రతీ అడుగు, అడుగునా సహకరిస్తేనే మీరు ఏదైనా ఒక పనిచేయగలుగుతున్నారు.

అది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

(........ ముగింపు)

***మన జీవితాలు ప్రకృతికి అనుగుణ్యంగా ఉంటే,***

ప్రకృతి సహకరించిన పనులను చేయగలుగుతాం, సరే ఆనందిస్తాం.

ప్రకృతి సహకరించనప్పుడు అడ్డంకులు ఏర్పడితే,<br>
ఎందుకు ప్రకృతి సహకరించలేదో ఆలోచించి,<br>
దానికి అనుగుణ్యంగా ప్రవర్తిస్తాం తప్ప, వ్యథ చెందం. ఆవేదన చెందం.

ప్రకృతికి అనుగుణ్యంగా ఉండే జీవితానికి,<br>
ఈనాటి మన జీవితాలకు ఉన్న తేడా అది.

❀ ప్రకృతి ఎప్పుడూ మన జీవితాలను సవ్యమైన దిశలో నడిపించడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది.

కానీ మనం సమాజం ఏ దిశలో వెళుతోందో,
ఆ దిశలో ప్రయాణించడానికి ప్రయత్నిస్తూవుంటాం.

మనం పిల్లల్ని ఇంజనీరింగు, మెడిసినూ ఎందుకు చదివిస్తున్నాం అంటే,
సమాజం ఆ విధంగా నడుస్తోంది.

మన పిల్లల్ని విదేశాలకు ఎందుకు పంపిస్తున్నాం అంటే,
సమాజం ఆ విధంగా నడుస్తోంది.

కారులు, విమానాలు కనీస అవసరాలుగా ఎందుకు మారాయి అంటే,
సమాజం ఆ విధంగా నడుస్తోంది.

***కానీ మాస్టరుగారు చాలా తరచుగా ఏమని చెప్పేవారు అంటే,***

❀ మీ జీవితాలు సవ్యమైన మార్గంలో ఉండాలి అంటే, సమాజం ఎటువైపు వెళుతోందో, దానికి పూర్తిగా వ్యతిరేకంగా వెళ్ళండి అనేవారు.

ఈనాటి మన సమాజం ప్రయాణించే దిశ
ప్రకృతికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంది.

అందుచేత సహజంగానే మన జీవితం యొక్క దిశను మార్చడానికి ప్రకృతి మనకు అనేక అడ్డంకులను సృష్టిస్తూనే ఉంటుంది.

అందుచేత వివిధ అడ్డంకులు, కష్టాలు రూపంలో ప్రకృతి మనకు అందజేస్తోన్న సందేశాన్ని అర్థం చేసుకుని, దానికి అనుగుణ్యంగా జీవించగలిగితే,

మన కుటుంబ జీవితం తప్పకుండా స్వర్గతుల్యంగా మారుతుంది.

✣☆✣



# నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్
# ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే!

నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యల్ని అధిగమించి,

ప్రకృతికి అనుగుణ్యంగా జీవించడం అలవాటు చేసుకోవడానికి మాస్టరు గారు అందించిన అద్భుతమైన ఫార్ములా ఏమిటంటే,

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.

ఈ ఫార్ములాకి సంబంధించిన వివరాలను ఆయన మాటల్లోనే ఇంకొకసారి గుర్తు చేసుకుందాం.

***(ప్రారంభం ........)***

మనిషికి ఆర్థిక సమస్యలు ఉన్నా,
ఆరోగ్యపరమైనటువంటి సమస్యలు ఉన్నా,
కుటుంబపరమైనటువంటి సమస్యలు ఉన్నా,
వీటి అన్నింటికి ఆధారభూతమైనటువంటి ఒక మంత్రం ఉంది.

✣ ఈ మంత్రాన్ని కనుక మీరు ఉపయోగించుకోగలిగితే,
ఆ సమస్యలు ఏమవుతాయో నేను చెప్పలేను కాని,
<u>ఆ సమస్యల ప్రభావం మీ మీద ఉండదు.</u>

***ఆ మంత్రం ఏమిటి అంటే,***

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్
ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే!

అది అర్థం చేసుకోండి ఎప్పుడూ కూడ.

రైల్వే గేటు వేసేసినప్పుడు చాలా మంది ఎంత గందరగోళం పడిపోతారో! గేటు తీయించుకుని మరీ వెళతారు.

టైమ్ ఉండి, గేటు తీయించుకోగలిగితే, తీయించుకోండి. దానిని నేను వద్దు అని తప్పు పట్టుకోవటంలేదు. అది కూడా నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.

మీ మాట వినే గేట్‌మేన్ అక్కడ ఉండి, వాడు తెరవటమన్నది కూడా ప్రకృతి మీకు అక్కడ పెట్టినటువంటి ప్రసాదమే కదా! అందుచేత,

- మీకు ప్రకృతి ఇచ్చినటువంటి ప్రతీ అవకాశాన్ని ఉపయోగించుకోవటమే చేతవ్వాలి తప్ప,
  లేనిది ప్రకృతి నుండి పొందుదాము అనే కోరిక ఉండగూడదు.

ఈ ఒక్క మంత్రము మీరు ఆలోచించుకోగలిగితే,
అర్థం చేసుకోగలిగితే చాలు.

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.
ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే

మీరు మార్చలేరు దాన్ని.

దానినే చాలా సార్లు శ్రీకృష్ణుడు భగవద్గీతలో 'కాలోస్మి' అని నేనే కాలాన్ని అని చెప్పాడు.

కాలోస్మిలోక క్షయకృత్ప్రవృద్ధో
లోకాన్సమాహర్తు మిహప్రవృత్తః।
ఋతేపి త్వాం నభవిష్యంతి సర్వే
యేవస్థితాః ప్రత్యనీకేషు యోధాః॥ (భ.గీ. 11-32)



(నేను) లోకసంహారకుడనై విజృంభించిన కాలుడను అయియున్నాను. ప్రాణులను సంహరించు నిమిత్తము ఈ ప్రపంచమున ప్రవర్తించుచున్నాను. ప్రతిపక్ష సైన్యములందుగల వీరులు నీవు లేకపోయినను (యుద్ధము చేయకున్నను) జీవించి యుండరు (మృతినొందక తప్పరు).

ఈ క్షణంలో మనం ఇక్కడ ఉన్నాం. ఈ క్షణంలో నేను గుంటూరులో ఉండలేను, కొందరు అమలాపురం దగ్గర ఉండలేరు. మీరు మీ, మీ ఊళ్ళ దగ్గర ఉండలేరు.

ఈ క్షణంలో ఇది కరెక్టే. మీకు ఇది కరెక్టే. మీకు ఇష్టం ఉన్నా,
లేకపోయినా మీరు ఇక్కడ ఉన్నారు కదా!

ఈ క్షణాన్ని మీరు మార్చలేరు.

కాని మీరు దేనిని మార్చగలరు?

రాబోయే క్షణాన్ని మార్చగలరు.

మీరు ఇక్కడే ఉంటారా, లేకపోతే రాబోయే క్షణాల్లో బస్సెక్కి మీ ఊరు వెళ్ళిపోతారా అనే నిర్ణయం మీకు ఉంది. ఇది అర్థం చేసుకోండి.

- మనం ఎప్పుడూ కూడ పాత సంఘటనల బరువులో జీవిస్తాం.

మాస్టారు నిన్న కోప్పడ్డారు, మొన్న కోప్పడ్డారు, ఇది చేశారు, అది చేశారు!

అ సంఘటన జరిగిపోయింది. దానిని గురించి కాదు మీరు ఆలోచించాల్సింది, ఈ క్షణంలో మనము ఏం చేయాలి? ఏ విధంగా జీవించాలి? అది మీరు ఆలోచించాలి.

**కరెక్ట్ నిర్ణయం మీరు ఎప్పుడు తీసుకోగలుగుతారు అంటే,**

ఇప్పుడు ఉన్న పరిస్థితి కరెక్టే అని మీరు నమ్మితే.

"నాకు అవకాశం లేదు. నాకు వీలులేదు. నేనే కనుక ఎమ్మెల్యేని అయి వుంటే, నేనే కనుక హోమ్ మినిస్టర్‌ని అయివుంటే ఆ ఆశ్రమం ఇలా ఉండేదా?"

ఇవి అన్నీ అర్థరహితమైన ఆలోచనలు.

ఇప్పుడు ఉన్నది ఉన్నట్టు స్వీకరిద్దాం మనం.

**స్వీకరించిన తరవాత ఏం చేయాలి మనం?**

దీనిని మార్చుకోవటానికి ట్రై చేయాలి.

దీనిని మార్చుకోవటానికి ట్రై చేయటమంటే ఆశ్రమాన్ని కాదు మార్చటం, మీ ఆలోచనా విధానం ముందు మారాలి.

రిపీటెడ్‌గా నేను చెప్తూవున్న విషయం అది.

మీరు మారండి.
మీరు మారితే పరిస్థితులు మారతాయి.

- పరిస్థితులను మార్చగలిగేటటువంటి ఆలోచనాశక్తి, సంకల్పశక్తి మీకు ఉన్నాయి.
- ఆ సంకల్పశక్తితో పరిస్థితులను ఏ విధంగా అయినా మార్చేసుకోవచ్చు. ఖచ్చితంగా ఏ విధంగా అయినా మార్చేసుకోవచ్చు.
- కాని మీరు అడిగిన దానిని బట్టి, మీ సంస్కారాలను బట్టి, మీకు ఇది వరకు ఉన్నటువంటి బ్యాక్‌గ్రౌండ్‌ను బట్టి ఆ మార్పుకి టైమ్ పడుతుంది.

ఇప్పుడు నేను సంగీతజ్ఞుడ్ని అయిపోవాలి అంటే ఈ జన్మలో అవలేను. కొన్ని జన్మల వరకు సంగీతజ్ఞుడ్ని అవటానికి నా జీవితాన్ని వెచ్చిస్తాను అని నిర్ణయించుకుంటే, ఖచ్చితంగా ఏదో ఒక జీవితంలో నేను సంగీతజ్ఞుడ్ని అవుతాను. ఈ ఉదాహరణ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.



- మన భారతజాతి మీ యొక్క ప్రతీ కోరిక తీరుతుంది అని గ్యారంటీ ఇస్తోంది.

కాలం నిర్ణయించదు,
కాలాన్ని మీరు నిర్ణయించుకుంటారు.

- మీ ఆవేదన, మీ యొక్క పరిశ్రమ బట్టి కాలం తగ్గుతూ ఉంటుంది, పెరుగుతూ ఉంటుంది.

దీనిని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకుని,
దానికి తగినట్టు మీ ఆచరణ పెట్టుకోండి.

- ప్రకృతి మనల్ని ఎక్కడ ఏ విధంగా ఉంచిందో, అదే కరెక్ట్ అన్న భావన మీకు రానంత వరకు ఆధ్యాత్మికతలో మీరు అడుగు పెట్టలేరు.

**మళ్ళీ చెప్తున్నాను అర్థం చేసుకోండి,**

మీరు ఎక్కడ ఉన్నారో, అక్కడ సుఖంగా లేరు,
ఆర్థిక సమస్యలు పీడిస్తున్నాయి,
కుటుంబ సమస్యలు పీడిస్తున్నాయి,

అయినా అది కరెక్టే,
ఇటీజ్ రైట్ అన్న భావన మీరు అర్థం చేసుకోండి.

- ఇది మిమ్మల్ని సంతోషపర్చటానికి చెప్పేటటువంటి మాటలు కాదు. ఇదే నిజమైనటువంటి ఆధ్యాత్మికత.

అది అర్థం చేసుకోండి మీరు.

మీరు ఎక్కడ ఉన్నా, ఎంత మానసికమైన అసంతులనలో ఉన్నా, మీకు ఉన్న కష్టాలు మిగతా భక్తులకు వచ్చిన కష్టాలతో పోల్చి చూసుకుంటే ఏంటిట?

అర్జునుడు, భీముడు, నకుల, సహదేవుడు,

ధర్మరాజులాంటి వాళ్ళ భార్యని వాళ్ళ కంటి ముందే,

వాళ్ళ తాలూకు వాళ్ళే అవమానిస్తూ ఉన్నారు.

☝ ఇంతకంటే పెద్ద అవమానం ఈ కలియుగంలో మీరు ఇంకొకటి ఊహించ గలరా? జరిగిందా ఇట్లాంటి అవమానం ఎవరికైనా?

-- కలియుగం కలియుగం అని ఉత్తినే మనం యుగాన్ని దూషిస్తాం గాని, ఊహించండి ఆ అవమానం ఎలాంటిదో!

అందులో ఎలాంటివాళ్ళు వాళ్ళు?

ఒక్కొక్కడు చీల్చి చెండాడై గలడు అందర్ని.

***కాని ఎందుకు ఊరుకున్నారు!***

"నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్"

ప్రకృతి కరెక్ట్. ఏది చేసినా కరెక్టే చేస్తుంది.

మీకు అవమానం కావచ్చు అది.

మీ అహంకారాన్ని అది తృప్తి పర్చలేకపోవచ్చు.

✥ రామాయణ, మహాభారతాల్లో మీరు నేర్చుకోవలసింది అది. అదీ ఆధ్యాత్మికత అంటే.

శక్తి సంపన్నులు కారా పాండవులు?

కనీసం వాళ్ళు ప్రయత్నించవచ్చుకదా ద్రౌపదిని సంరక్షించటానికి?

ప్రయత్నించక్కరలేదు.

✥ మీరు నిజంగా ప్రకృతి కరెక్టే అని ఎప్పుడైతే స్వీకరిస్తారో, పరిపూర్ణమైనటువంటి స్వీకరణ ఎక్కడైతే వుంటుందో,



అక్కడక్కడ ఆ గురువు యొక్క అనుగ్రహము

మీకు ఆ కష్టాన్ని దాటిస్తుంది.

☝ కష్టాన్ని దాటిస్తుంది.

-- కష్టాన్ని తీసివేయాలో, వద్దో ప్రకృతిని నిర్ణయించుకోనివ్వండి.

అదీ మనం నేర్చుకోవాలి, "నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్".

కష్టం రానివ్వండి.

బాధగా ఉందా, రానివ్వండి. బాధపడండి.

పాండవులు బాధపడలేదు అని ఎవరైనా చెప్పారా? చాలా ఆనందంగా భజనలు, కీర్తనలు పాడుకుంటున్నారా ద్రౌపదికి అవమానం జరుగుతూవుంటే?

లేదే. భజనలు అవీ ఏమీ పాడుకోలేదు.

***పళ్ళు ఎంతగా పట పటలాడించుకున్నారంటే,***

భయంకరమైనటువంటి ప్రతిజ్ఞలు చేసుకున్నారు వాళ్ళు.

***కానీ, ఎప్పుడా ప్రతిజ్ఞలు తీరుస్తారు?***

ప్రకృతి దానికి అనువైన కాలం ఇచ్చినపుడు.

✥ ఎన్ని సంవత్సరాల తర్వాత ఇచ్చిందో ప్రకృతి తెలుసుకదా మీకు.

మరి మనకి ఒక రెండు సంవత్సరాలో, మూడు సంవత్సరాలో కష్టకాలం

వచ్చే సరికి ఆ కష్ట కాలాన్ని మీరు ప్రకృతి కరెక్టే అని ఎందుకు

అనుకోలేకపోతున్నారు?

మీరు అనుకున్నా అనుకోలేకపోయినా అది కరెక్టే.

మీరు చెయ్యగలిగింది ఏం లేదు, అది అర్థం చేసుకోండి అక్కడ.

ఏమీ చెయ్యలేరు మీరు.

అరటి తొక్క మీద ఐన్‌స్టీన్ కూడా కాలు పెట్టాడు. అమ్మో ఈయన ఐన్‌స్టీన్, నోబుల్ ప్రైజ్ విన్నర్, కాలు జారకూడదు అని ఏం ఉండదు ప్రకృతిలో.

సకల భోగ్యాలు అనుభవించగలిగేటటువంటి స్త్రీ, ద్రౌపది. శ్రీ కృష్ణుడు లాంటివాడు ఆమెకు దాసోహం. ఆవిడ యొక్క భక్తి అంత పరాకాష్ట.

ఎప్పుడైనా కె.ఎమ్. మున్షీ వ్రాసినటువంటి "కృష్ణావతార" పుస్తకం దొరికితే చదవండి. ద్రౌపది యొక్క కేరెక్టర్ ఎలా ఉంటుందో మీకు తెలుస్తుంది.

❖ పుట్టడమే 16 యేళ్ళ వయస్సుతో సర్వాలంకారభూషితగా పుట్టింది.

ద్రోణాచార్యుడు మీద కసి తీర్చుకోవటానికి ద్రుపదుని యొక్క పుత్రికగా పుట్టింది. సాధారణ స్త్రీ కాదావిడ. యజ్ఞకుండములోంచి ఉద్భవించినటువంటి స్త్రీ. 'చిదగ్ని కుండ సంభూతా దేవకార్య సముద్యతా'.

అటువంటి స్త్రీ సైరంధ్రిగా పనిచేయాల్సి వచ్చింది.

ఇంకొక భాషలో చెప్పుకోవాలంటే పనిమనిషి.
ఈనాడు మన పనిమనిషి ఎంతో, ఆనాడు సైరంధ్రి అంత.

కీచకుడి దృష్టి పడింది. ఏం చేయగలిగింది?

***ఎందుకిది చెప్తున్నాను,***

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అనేదే భక్తుల చరిత్ర మనకు చెప్పేది.

***ఎందుకిది ఇంత వివరంగా చెప్తున్నాను అంటే,***

"గడువు లోపల కొన్ని పనులు మేం చేయలేకపోయాం కనుక నేను చేతకానివాణ్ణి" అంటున్నారు. మీరు చేతకాని వాళ్ళో, కాదో నాకు తెలీదు.



***నాకు తెలిసిన విద్య ఏమిటీ అంటే,***

అదీ రైటే! మీరు చేయగలిగితే, ఓ.కె.
చేయలేకపోయినా, ఓకేయే.

నా మనస్తత్వం అదే.
మీ మనస్తత్వం కూడా అలా అవ్వాలి.

కానీ ఇక్కడ ఒక కండిషను ఉంది.

***ఏమిటా కండిషను,***

మీరు చేయవలసినంత ప్రయత్నము పరిపూర్ణంగా చేశారా, లేదా?

నేను కోపగించుకున్నా, ఆనందించినా
ఆ ఒక్క కండిషన్‌నే చూస్తాను.

రిజల్ట్ ఏమైందో నాకు అనవసరం.

ఒక పాంప్లెట్ ప్రింట్ చేస్తే, అందులో పది తప్పులు ఉంటే,
అది ఖచ్చితంగా నాకు కోపం రావల్సిన విషయమే.

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ కాదది.

మీరు వాడికి డబ్బు ఎందుకిస్తారు?
మీకు కావలసినట్టు వాడు ప్రింట్ చెయ్యాలని.

"వాడు విసుక్కుంటున్నాడు మాస్టారు!"

విసుక్కుంటే వాడి దగ్గరికి వెళ్ళకండి. వాణ్ణి మీరూ విసుక్కోండి.

కాని వాడు విసుక్కుంటున్నాడు అని చెప్పి ఒక పేజీ పాంప్లెట్‌లో కూడా తప్పొస్తే అర్థం ఏముంది? అక్కడ కోపం నాకు.

అది నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అంటే ఒప్పుకోను.

ఎందుకు నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ కాదు?

మరి ప్రూఫ్ రీడింగ్ ఎందుకింక?

***మీరు ఈ ఫార్ములాను ఎక్కడ ఉపయోగించుకోవాలో, ఆ తేడా అర్థమైందా!***

- పరిస్థితి మీ చేతిలో లేనప్పుడు,
మీరు శాయశక్తులా ప్రయత్నం చేసినప్పుడు కూడా పరిస్థితి మారకపోతే,
అప్పుడు "నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్".

ప్రకృతిని తల్లి అంటాం మనం, మాతా అంటాం మనం.
తల్లి ఎవర్నీ బాధపెట్టదు. బాధపెట్టలేదు ప్రకృతి ఎవర్నీ.

మీరు బాధపడతారు.
ప్రకృతేం బాధ పెట్టదు.

ఎండాకాలం ఎందుకొస్తుంది? రేపు పంటలు పండాలి కనక. రేపు పంటలు పండకపోతే మీకు తిండి ఉండదు. చల్లగా ఉందనుకోండి వాతావరణం, నెక్స్ట్ ఇయర్ నో ఫుడ్. అందుచేత,

*ప్రకృతి మాత యొక్క తీవ్రత కూడా మీకు వరదానమే.*

ఇది అర్థం చేసుకుని ఇక్కడ్నుంచి వెళ్ళండి.

మీ కష్టాలు తీర్చేటటువంటి బాధ్యత గురువుకి ఉంది, తీరుస్తాడు. తీర్చాడు! ఏ భక్తుడికి తీర్చలేదో మీరు చెప్పండి? కానీ,

ఎప్పుడు తీర్చాలో గురువుని నిర్ణయించుకోనివ్వండి.

మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా నిర్ణయం గురువుదే అది.
మీరు చేయగలిగింది ఏం లేదు అక్కడ.



యు ఆర్ హెల్ప్‌లెస్.

కాని ఆ హెల్ప్‌లెస్‌నెస్‌లోనే ఆనందం ఉంది.

శిష్యుడి యొక్క హెల్ప్‌లెస్‌నెస్
గురువుకి ఎంత ముచ్చటగా ఉంటుందో!

- కాని ఆ హెల్ప్‌లెస్‌నెస్‌లో కూడా మీరు చేయగలిగినటువంటి ప్రత్యామ్నాయ పరిస్థితులు మీరు ఎన్నుకున్నారా?

ఇది మిమ్మల్ని మీరే క్వశ్చన్ చేసుకోండి.

***పని పూర్తయిందా, లేదా!***

*ఈ కార్యక్రమాలు ఎప్పటికీ పూర్తి కావు.*

ఒక యుగాన్ని నిర్మించేటటువంటి కార్యక్రమాలకి
మీరు ఒక సంవత్సరం గోల్ పెట్టుకుంటారా?
2000 వ సంవత్సరం ఇలాంటివి తాత్కాలికమైనటువంటి గోల్స్ అవి.

అంటే 2000వ సం॥ తరవాత ఇంక పనేం ఉండదా? మనం చాలా పిచ్చివాళ్ళం అసలు. రామాయణం చదువుతాం, రావణవధ అయిపోయింది, రామ పట్టాభిషేకం అయిపోయింది. అయిపోయాక రాముడు ఎంత కష్టపడ్డాడో మీకు ఏమైనా అవగాహన ఉందా?

*రాముడి పట్టాభిషేకం అయిపోగానే రామరాజ్యం వచ్చేసిందని మీ ఉద్దేశ్యం?*

చంపేయటం ఏముంది, ఒక రోజు పని. నిర్మాణ కార్యము ఎన్ని సంవత్సరాలు పట్టిందో రాముడికి, తెలియదు మీకు. ఎంతలాగ ఆ నిర్మాణ కార్యాలలో రాముడు మునిగిపోయాడు అంటే, "నాయనా నువ్వు ఇక్కడ కాదు ఉండాల్సింది" అని ఆయనకి గుర్తు చేయటానికి యముడు రావాల్సి వచ్చింది.

అంటే, ఎంతలాగ ఆయన నిర్మాణ కార్యాలలో మునిగిపోయాడో మీరు ఆలోచించుకోండి. ఆయనకి టైమే గుర్తు లేదసలు. తనో అవతారం, నేనీ అవతారాన్ని చాలించాలి అన్నది మర్చిపోయాడాయన.

మీరు చేస్తున్నటువంటి పనుల్లో,
మీరు అలా మరవగలుగుతున్నారా అన్నది ఆలోచించుకోండి.
అదీ రామకార్యమంటే.

రాముడి యొక్క పనిని ఏ మూడ్‌లో చేయాలో అనేది అర్థం చేసుకోండి.

సీతాదేవిని వెతకటానికి హనుమంతుడు వెళ్ళాడు. అక్కడే రాక్షస సంహారం హనుమంతుడొక్కడు చేయగలడు అని మీకు నమ్మకం ఉంది కదా! మరి ఎందుకు చేయలేదు?

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.
అప్పుడు చేయకూడదు అది.

"ఎప్పుడు, ఏ టైమ్‌లో, ఏది చేయాలో మరి మాకు ఎలా తెలుస్తుంది మాష్టారు?"

మీకు తెలియాల్సిన పనిలేదు.
ప్రకృతికి తెలుసు.

ప్రకృతికి తెలుసును అన్న నమ్మకం మీకు ఉంటే చాలు.

❀ ప్రకృతికి అంతా తెలుసు.

-- ప్రకృతి ఒడిలో ఉన్నటువంటి మనము,
చేయగలిగినటువంటి పనులు మనస్ఫూర్తిగా మన లోటు లేకుండా చేస్తూ ఉంటాము అనేటటువంటి ఏకైక దీక్ష, ఆధ్యాత్మికత.

☆✡☆



# 2019 నాటికి ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్, బ్యాంకింగ్ వ్యవస్థ ఉండకపోవచ్చు!

సమకాలీన ప్రపంచంలోని ఏ మహాత్ముడి యొక్క లక్ష్యం అయినా,
ఏ గురువు యొక్క లక్ష్యం అయినా ఏమిటంటే,
"భూమిని స్వర్గంగా మార్చడం" అని మాస్టరుగారు చెప్పేవారు.

❦ అందుచేత మాస్టరుగారు ఏ ఆశ్రమాలు పెట్టినా, ఏ సంస్థలు స్థాపించినా,
ఏ సాధనా విధానాలు అందజేసినా, ఏ కార్యక్రమాలు చేపట్టినా,
అంతిమంగా వాటి యొక్క లక్ష్యం ఏమిటంటే,

భూమి స్వర్గంగా మారటం.

❋ కానీ "భూమి స్వర్గంగా మారాలి అంటే,
ఈనాటి బ్యాంకులు పోవాలి,
స్కూళ్ళు, కాలేజీలు పోవాలి.

ఆ విధంగా పోవడాన్ని మానవజాతి ఇష్టపడాలి" అని 1.4.14 న మౌంట్ శంబళాలో మాస్టరుగారు పేర్కొన్న విషయం పాఠకులకు గుర్తు ఉండేవుంటుంది.

సహజంగానే స్వర్ణయుగము మాసపత్రికకు ఇది చాలా నిరుత్సాహాన్ని కలిగించే విషయం. ఎందుకంటే, ఈనాటి బ్యాంకులు, స్కూళ్ళు, కాలేజీలు పోవాలి అని కోరుకునే స్థితిలో మానవ సమాజం లేదు.

అందుచేత ఇది ఎప్పటికి జరుగుతుందో తెలియని పరిస్థితిలో నిరాశ పడటం సహజమే కదా!

మాస్టరుగారు శరీరం వదలటానికి ముందు జూన్ 26, 27, 28 తారీఖులలో మౌంట్ శంబళాలో ఇచ్చిన ఉపన్యాసాలు "శంబళ శ్యమంతక మణి" మాసపత్రికలో ప్రచురించబడ్డాయి.[1]

✻ జూన్ 26 సాయంత్రం 6 గంటలకి మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసంలో "2019 నాటికి ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్, బ్యాంకింగ్ వ్యవస్థ ఉండకపోవచ్చు" అని పేర్కొన్నారు.

నాకు ఈ భవిష్య సంభావన కూడా నిరుత్సాహాన్నే కలిగించింది. ఎందుకంటే, ఇంకొక 5 సంవత్సరాలు ఎదురుచూసే ఓపిక నాకు లేదు.

కానీ 13.8.14 న సాక్షి దినపత్రికలో "ఈ మార్కుల చదువులు పోవాలి" అనే శీర్షికతో వెలువడిన శ్రీ ఆర్. శశికుమార్‌గారి విశ్లేషణ నాకు చాలా ఆనందాన్ని కలిగించింది. ఎందుకంటే, విద్యారంగంలో మార్పుల కోసం ఈనాటి మేధావులు ఆలోచించడం మొదలుపెట్టారు. ప్రస్తుతానికి అది చాలు.

భూమిని స్వర్గంగా మార్చడానికి మానవజాతిని సమాయుత్తపరచడానికి ఉపయోగపడే ఆ శీర్షికను ఈ దిగువన క్లుప్తంగా ఒకసారి పరిశీలిద్దాం.

**(ప్రారంభం ........)**

'స్పర్థయా వర్ధతే విద్యా...' ఇదో భారతీయ నానుడి. కానీ రానురాను స్పర్థ మాత్రం మిగిలి, విద్య అప్రధానమైంది. చదువులు కునారిల్లుతున్నాయి.

గతంలో పోలిస్తే ఇప్పుడు ఇంజనీర్లనీ, డాక్టర్లనీ, పట్టభద్రులనీ, ఇతర వృత్తి నిపుణులనీ ఎన్నో రెట్లు ఎక్కువగా సృష్టించుకుంటున్నాం కదా! ఇది విద్యా వ్యవస్థ పురోగతే కానీ, దిగజారుడు లక్షణం ఎక్కడ ఉంది?

---

1 - "శంబళ శ్యమంతక మణి" మాసపత్రిక
మౌంట్ శంబళ, హైదరాబాద్ నుండి ప్రచురించబడుచున్నది.



పైపైన చూస్తే ఇదే అనిపించవచ్చు. కానీ రాశిలోనే కాక, వాసిలో మనం సాధించిన పురోగతి ఏమిటి అన్నదే అసలు ప్రశ్న.

## అంతటా అనైతిక వాతావరణం

మనం చదువుకోవడం మాని, చదువు'కొనడం' మొదలెట్టి చాలా కాలం అయింది. 'కొంటున్న' ఆ చదువులైనా నాణ్యమైనవా?

దీనికి ఆశాజనకమైన సమాధానం రాదు.

విద్యార్థులను పరిపూర్ణ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత నుంచి విద్యా సంస్థలు తప్పుకున్నాయి. ఏదో ఒక మార్గంలో మార్కులు తెచ్చుకోవడమే పరమార్థం అన్న అనైతిక వాతావరణమే (ప్రభుత్వ సంస్థలతో సహా) నెలకొని ఉంది.

ర్యాంకులూ మార్కులూ సాధించే సత్తా ఉన్న రేసుగుర్రాల మీద (10 శాతం) విపరీతమైన శ్రద్ధ కనపరుస్తూ, మిగిలిన వారిని (90 శాతం) నిర్లక్ష్యం చేయడం ఇప్పుడు సర్వసాధారణమైంది.

విద్యా వ్యవస్థ వాస్తవంగా శ్రద్ధ తీసుకోవలసినది - ఈ 90 శాతం విద్యార్థుల గురించే. ఇంటెన్సివ్ బ్యాచ్, స్పెషల్ బ్యాచ్ వంటి పేర్లతో ఆ పది శాతం విద్యార్థులను వేరు చేసి, వారు తెస్తున్న ర్యాంకులను ఎరగా వేసి లక్షలాది సాధారణ విద్యార్థులను ప్రలోభపెడుతున్నారు.

కార్పొరేట్ పేరుతో జరుగుతున్న తతంగం అంతా ఇదే.

## మెదళ్లకు సామూహిక హింస

ఐదేళ్లకి ఒకసారి జనరేషన్ గ్యాప్ వస్తూ ఉంటుంది అన్నది శాస్త్రీయ అవగాహన. ప్రతి తరం ముందు తరం కంటే చురుకుగా కనిపిస్తుంది. ఈ తరం పిల్లలను చూస్తే వారి గ్రహణ శక్తీ, అవగాహనా శక్తీ అద్భుతం అనిపిస్తాయి.

అదే సమయంలో వీరంతా ఆ ప్రతిభను కోల్పోతున్నారు అన్న వాస్తవం తెలిస్తే బాధ కూడా కలుగుతుంది.

* కార్పొరేట్ విద్య పేరుతో తెలుగు ప్రాంత విద్యనూ, విద్యార్థులనూ కొన్ని తరాల పాటు కోలుకోలేని రీతిలో చావు దెబ్బ తీశారు.
-- ఆట స్థలం కూడా లేని పాఠశాలలూ, కోళ్ల ఫారాల వంటి కళాశాలలూ ఆత్మ విశ్వాసమంటే తెలియని విద్యార్థులను తయారుచేస్తున్నాయి.
-- తరగతి గదులలో విద్యార్థులకు లభిస్తున్నది విద్య కాదు, వాళ్ళ మెదళ్లకు సామూహిక హింస.
-- "స్టడీ మెటీరియల్"ను వల్లె వేసి, దానిని పరీక్షలో విసర్జించి తెచ్చు కుంటున్న మార్కులు వారి కెరీర్‌కు పనికిరావు అని పిల్లలకే కాదు, వారి తల్లితండ్రులకు సైతం తెలియడం లేదు.

## తృష్ణను రేకెత్తించే వారేరి?

"ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్థులకి త్రాగేందుకు నీరు ఇవ్వడు. కానీ దాహం సృష్టిస్తాడు" అంటుందొక చైనా సూక్తి.

* కానీ నేటి మన విద్యా విధానంలో విద్యార్థికి పళ్లరసం తీసి, నేరుగా గొంతులో పోస్తున్నారు. విద్యార్థి పని ఏమిటంటే, దానిని మ్రింగడమే.
-- అంత సులభంగా పళ్లరసం లభిస్తోందని సమాజం ఆనందిస్తోంది. కానీ, అది ఏ రకమో, ఏ పండుదో విద్యార్థికి అవగాహన లేదన్న సంగతిని అంతా విస్మరిస్తున్నారు.

* తృష్ణను చంపేది విద్య కాదు, అవిద్యే.
ఈ అవిద్యే నేడు "కార్పొరేట్ విద్య"గా చలామణి అవుతోంది.



## శిష్యులను మించలేని గురువులు?

ఇప్పటి విద్యార్థుల ఆలోచనా శక్తితో పోటీపడగల సామర్థ్యం చాలా మంది ఉపాధ్యాయులలో లేదు అన్నది ఒక కఠోర వాస్తవం.

ఎందుకంటే, ఏ ఉద్యోగమూ రాక ఉపాధ్యాయులైన వాళ్లే ఎక్కువ కనపడుతున్నారు. ఇంజనీరింగ్ దీనికి గొప్ప ఉదాహరణ. చురుకైన అభ్యర్థులంతా ఉద్యోగాలలో స్థిరపడుతూ ఉంటే, ఏ అవకాశమూ రాని వారే ఇంజనీరింగ్ కళాశాలల్లో లెక్చరర్లుగా, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఎక్కువగా చేరుతున్నారు.

## మార్కులే పరమావధి కాదు

పిల్లలకు మార్కులూ, ర్యాంకులూ వస్తే అదే పది వేలు అనుకునే తల్లిదండ్రుల ఆలోచనలో మార్పు రావలసిన సమయం వచ్చింది.

* బిల్‌గేట్స్, అబ్దుల్ కలామ్, సత్య నాదెళ్ల - మనం ఆరాధనతో చూసే వీరెవరూ కూడా ఈనాటి "బట్టీ విద్యావిధానం"లో భాగస్వాములు కారు.
-- వారి ఎదుగుదలకు కారణం - వారి సృజనాత్మకత, అవగాహన.
వ్యక్తిత్వ వికాసం చిన్నతనం నుంచి పిల్లల్లో నిర్మించాలి.
ఒక క్రమపద్ధతిలో ఆ వికాసం జరగాలి.
కొన్ని వేలు పోసి, కొన్ని నెలల్లో దానిని పిల్లలకి సమకూర్చిపెట్టలేం.

* విద్యార్థిని విననివ్వండి, నేర్చుకోనివ్వండి, ఆలోచించనివ్వండి.
-- సాటివారిని గౌరవించే సంస్కారం నింపండి.
-- సమాజ శ్రేయస్సు, వ్యక్తి శ్రేయస్సు వేర్వేరు కాదని చెప్పండి.
-- గుమస్తాలనే కాదు, నాయకులనూ తీర్చిదిద్దండి.